# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

50 ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII YEAR OF OUR LORD JESUS CHRIST, JULY 2022 NO. 8


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 30 : 1-10**

1. యెహోవా, నా శత్రువులను నా విషయమై సంతోషం -పనియ్యక నీవు నన్నుద్ధరించియున్నావు అందుకై నేను నిన్ను కొనియాడుచున్నాను.
2. యెహోవా నా దేవా, నేను నీకు మొఱ్ఱపెట్టగా నీవు నన్ను స్వస్థపరచితివి.
3. యెహోవా, పాతాళములోనుండి నా ప్రాణమును లేవదీసితివి నేను గోతిలోనికి దిగకుండ నీవు నన్ను బ్రదికించితివి.
4. యెహోవా భక్తులారా, ఆయనను కీర్తించుడి ఆయన పరిశుద్ధమైన జ్ఞాపకార్థ నామమునుబట్టి ఆయనను స్తుతించుడి.
5. ఆయన కోపము నిమిషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును. సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రియుండినను ఉదయమున సంతోషము కలుగును.
6. నేనెన్నడు కదలనని నా క్షేమకాలమున అనుకొంటిని.
7. యెహోవా, దయకలిగి నీవే నా పర్వతమును స్థిరపరచితివి నీ ముఖమును నీవు దాచుకొనినప్పుడు నేను కలత జెందితిని
8. యెహోవా, నీకే మొఱ్ఱపెట్టితిని నా ప్రభువును బతిమాలుకొంటిని. నేను గోతిలోనికి దిగినయెడల నా ప్రాణమువలన ఏమి లాభము?
9. మన్ను నిన్ను స్తుతించునా? నీ సత్యమునుగూర్చి అది వివరించునా?
10. యెహోవా, ఆలకింపుము నన్ను కరుణింపుము యెహోవా, నాకు సహాయుడవై యుండుము.

# మీ నిర్ణయము మీ గమ్యస్థానమును నిర్ణయిస్తుంది!

## YOUR DECISION DETERMINES YOUR DESTINATION!

(ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము)

ఈ లోకములో ప్రతి ఒక్కరు వారికి మంచి సంగతులు జరుగాలని కోరుకుంటారు- నిరీక్షించని లేక నిరీక్షించిన ఆశీర్వాదములు! ప్రమోషన్లు!! అయితే ప్రతి ఒక్కరు దేవుని నుండి ఒక ప్రత్యేకమైన పిలుపును కలిగియుంటారు మరియు ఆయన మనలో ప్రతి ఒక్కరిని వివిధరీతులలో నడిపిస్తాడు. మన పిలుపు వేరైయుండవచ్చు-అయితే సరియైన సమయములో మనము తీసుకొనే నిర్ణయము మన గమ్యస్థానమును నిర్ణయిస్తుంది. అనేకమంది ప్రజల జీవితాలను మనము చదువుకున్నప్పుడు ఈ సత్యము బయలుపరచబడుతుంది. ప్రవక్తలైన ఏలీయా, ఎలీషా మరియు ఎలీషాయొక్క సహాయకుడు గేహజి జీవితములను మనము చదువుకుందాము. ఈ మనుష్యులందరు సమకాలీకులు.

### 1. ప్రవక్తయైన ఏలీయా

క్రీస్తు పూర్వము 910-896 మధ్య ఏలీయా జీవించాడు. ఇతడు తిష్బీయుడు, గిలియాదు దేశమునుండి వచ్చినవాడు. ఇతడు ముందే నిర్ణయించబడి ప్రవక్తగా ఉండుటకు ప్రభువుచేత పిలువబడ్డాడు. బైబిల్ ఇతని పుట్టుక లేక ఇతని కుటుంబము విషయమై ఎటువంటి సమాచారము ఇవ్వలేదు.

ఏలీయా అను పేరునకు అర్థము యెహోవా నా దేవుడు. మనము ఏలీయా జీవితమును పూర్తిగా చూచినప్పుడు, అతనిని పిలిచినది ప్రభువని మరియు ముగింపులో అతనిని పరలోకమునకు తీసుకొనిపోయినది ప్రభువేనని మనము గమనిస్తాము. అతడు మరణమును అనుభవించలేదు. అతనిని సమాధిచేయలేదు. మరియు భూమిమీద ఉన్నప్పుడు, జంతువుల చర్మములతో తయారుచేయబడిన వస్త్రములను ధరించుకొని మరియు నడుమునకు తోలుదట్టి పెట్టుకొని జీవించాడు.

దేవుడు ఈ మనుష్యుడిని అనగా అడవిలో నివసించిన మరియు పరిశుద్ధ జీవితము జీవించిన ఈ మనుష్యుడిని చూచి తన ఆశ్చర్యకరమైన ప్రణాళికను నెరవేర్చుటకు అతనిని ఏర్పరచుకొన్నాడు. దేవుని ఏర్పాటు మానవునియొక్క విద్యార్హతలు లేక అతని ఆర్థిక లేక కుటుంబ స్థితులు అను మొదలగువాటిపై ఆధారపడియుండదు. ఏలీయా యొక్క అర్హత ఏమిటనగా సదాకాలము దేవుని స్వరమును వినుటకు అతడు సిద్ధముగా ఉండేవాడు మరియు దేవుడు చెప్పినదానిని చేయుటకు కోరుకొనినవాడు. మరియు దేవుడు అతనిని ప్రవక్తగా రాజైన ఆహాబు మరియు రాజైన అహజ్యా పరిపాలనలలో చేశాడు. ఏలీయా దినములలో, ఒమ్రి కుమారుడైన ఆహాబు ఇశ్రాయేలు రాజయ్యాడు మరియు ప్రభువు దృష్టిలో ఎక్కువ కీడును చేశాడు ఈ విధముగా అతనికి ముందు ఉన్నటువంటి రాజులలో ఎవరు చేయలేదు. నెబాతు కుమారుడైన యరొబాము జరిగించిన పావక్రియలను అనుసరించి నడుచుకొనుట స్వల్ప సంగతి యనుకొని,

...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

(ECHO GROUP)



యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు ఆయన దీర్ఘశాంతుడు
కృపాతిశయము గలవాడు (కీర్తనలు 145:8).



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**

Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.



**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అను ఆశీర్వదింపబడిన నామములో మీకు శుభములు. మా పలురకములైన పరిచర్యలు మరియు పరిచారకులపట్ల మీరు కలిగియున్న ప్రేమ మరియు శ్రద్ధను బట్టి మీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. మీ దయగల ప్రేమచేత మేము ఎంతగానో ప్రోత్సహించబడ్డాము. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక.

మా నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క చెర్మెన్‌యైన పాస్టర్ యమ్. ముత్తు తన ఆరోగ్య విషయములో కోలుకొనుచున్నాడు. అతనికొరకు ప్రార్థించుచున్న మా స్నేహితులందరికి మేము కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ఇదేవిధముగా నిరంతరము చేయుమని వేడుకొనుచున్నాము.

మీకు తెలిసిన విధముగానే, ప్రతిధ్వనించుపిలుపు పత్రికల యొక్క కార్యక్రమములు, నెహెమ్యా బైబిల్ కళాశాల (హిందీలేక ఒడియా బాషలు మరియు తమిళభాష), సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల, సంఘములు అను మొదలగువాటిని అభివృద్ధి పథములోనికి నడిపించుటలో మేము తీరిక లేకుండ ఉన్నాము. దేవుడు మన కార్యక్రమములన్నిటిని ఆశీర్వదించుచున్నాడు మరియు చెన్నై పట్టణమునందు మరియు పట్టణము బయట ప్రయాణములలో కూడ ఆశీర్వదించుచున్నాడు. ఈ నెల మేము తీరికలేకుండ ఉన్న కారణముచేత, మేము మా వర్తమానమును అగాధములోనుండి రాజభవనము అను టైటిల్ క్రింద వచ్చే నెలలో కొనసాగిస్తాము.

తరువాత, మా ప్రియమైన సహోదరుడు మరియు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికయొక్క సీనియర్ ఉపసంపాదకుడైన సహోదరుడు. మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్ ఈ సంవత్సరము మే 25వ తేదిన మహిమలో ప్రవేశించారు. దయచేసి మీ ప్రార్థనలలో అతని కుటుంబమును జ్ఞాపకము చేసుకొనుము. అతడు అనారోగ్యముగా ఉన్న సమయమునుండి అతనికొరకు ప్రార్థన చేస్తున్న మీకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

దేవుని కృపచేత మా నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క 23వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమము ఈ సంవత్సరము జూన్ 03వ తేదిన నిర్వహించబడినది. 23మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పొందుకొని భారతదేశములోని సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొని వెళ్లాలి అను ఆసక్తితో మిషన్ పనికొరకు ప్రత్యేకించబడ్డారు.

దేవుని కృపచేత, మా నెహెమ్యా బైబిల్ కళాశాల ( ఈవినింగ్ కోర్సు తమిళములో మరియు హిందీ లేక ఒడియాలో రెసిడెన్సియల్ కోర్సు) నిర్ణయింపబడిన ప్రకారముగా జూన్ 06వ తేదిన తిరిగి ప్రారంభము చేయబడి పూర్తిగా తరగతులు జరుగుచున్నవి. అదే విధముగా మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కూడ ఈ సంవత్సరము 13వ తేదిన తిరిగి ప్రారంభము చేయబడినది. ఈ సంస్థల సఫలత కొరకు ప్రార్థనచేయుము.

ఈ దినములలో, మా సహకారుల కుటుంబ సభ్యులందరికొరకు మీరు అత్యధికముగా ప్రార్థనలు చేయాలని కోరుకొనుచున్నాము ఏలయనగా వారు వారి జీవితములో దేవుని తాకిడిని అవసరతగా కలిగియున్నారు. దేవుని రాజ్య విస్తరణకొరకు మా పలురకముల పరిచర్యల అక్కఱలను జ్ఞాపకము చేసుకొనుము. రాబోవు దినములలో దేవుడు మిమ్మును సమృద్ధిగా ఆశీర్వదించును.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము.

అతడు సీదోనీయులకు రాజైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును వివాహము చేసికొని బయలు దేవతను పూజించుచు వానికి మ్రొక్కుచుండెను. షోమ్రోనులో తాను బయలు నకు కట్టించిన మందిరమందు బయలునకు ఒక బలిపీఠము కట్టించెను (1 రాజులు 16 : 30-32). భూమ్యాకాశములను సృజించిన దేవుని ఆరాధించుటకు బదులుగా ఈ ఇశ్రాయేలు రాజు ఇతర దేవతను ఆరాధించాడు.

### 1. వర్షము కురువదని ఏలీయా చెప్పాడు మరియు అతడు చెప్పినట్టుగానే వర్షము కురువలేదు.

ఏలీయా దేవుని మాటను రాజైన అహాబునకు తెలియజేశాడు, నా మాట ప్రకారము గాక, ఈ సంవత్సరములలో మంచైనను వర్షమైనను పడదని ప్రకటించెను. అతడు చెప్పిన విధముగానే మూడు సంవత్సరముల ఆరు నెలలు వర్షము పడలేదు. రాజు ఎదుట నిలువబడి దేవుడు చెప్పినది చెప్పటానికి అతడు ఎంతమాత్రము భయపడలేదు.

ఏలీయా పరిశుద్ధమైన దైవజనుడు మరియు దేవునిమీద ఇతని విశ్వాసము చాలా గొప్పది. ఇతడు ధైర్యవంతుడు మరియు సంభవింపబోవు ఫలితములను గురించి ఎంతమాత్రము భయపడనివాడు.

### 2. అతడు విధేయుడైన ప్రవక్త

దేవుడు ఏలీయాతో- నీవు ఇచ్చటినుండి తూర్పువైపునకు పోయి యొర్దానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర దాగి యుండుము అని చెప్పాడు (1 రాజులు 17:3). ప్రభువు సెలవిచ్చినట్లుగానే అతడు ఆ స్థలమునకు వెళ్లాడు. దేవుడు వాగ్దానము చేసిన ప్రకారముగానే, కాకోలములు ఉదయమందు రొట్టెను మాంసమును అస్తమయమందు రొట్టెను మాంసమును అతనియొద్దకు తీసికొనివచ్చుచుండెను. కొంతకాలమైన తరువాత దేశములో వర్షములేక ఆ నీరు ఎండిపోయెను. అంతట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను- నీవు సీదోను పట్టణ సంబంధమైన సారెపతు అను ఊరికి పోయి అచ్చట ఉండుము, నిన్ను పోషించుటకు అచ్చటనున్న యొక విధవరాలికి నేను సెలవిచ్చితిని. ఏలీయా ఈ ఆజ్ఞకు కూడ లోబడ్డాడు. సారెపతువద్ద, అతడు విధవరాలిని కలుసుకొని త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్లు నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను. తన దగ్గర ఉన్నది కొంచెమే ఐనప్పటికి అతడు అడిగిన దానిని ఆమె ఇచ్చినది. కాబట్టి, ఆమె సమృద్ధిగా ఆశీర్వదింపబడినది, ఎంతవరకు అనగా దేశము వర్షముతో ఆశీర్వదించబడేంతవరకు. తరువాత ఆమె కుమారుడు చనిపోయినప్పుడు ఏలీయా అతనిని తిరిగి లేపెను!

### 3. అతడు ధైర్యముగల ప్రవక్త (1 రాజులు 18 : 18-39).

తరువాత దేవుడు రాజైన అహాబు యెదుట కనబడుటకు ఏలీయాను పంపాడు, ఏలీయా రాజు దగ్గరకు వెళ్లి ఇశ్రాయేలీయులందరిని కర్మేలు పర్వతముమీదికి సమాకూర్చమని మరియు 450 బయలు ప్రవక్తలను మరియు ఆషేరా యొక్క 400 ప్రవక్తలను సమకూర్చమని అడిగాడు. యెన్నాళ్ల మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలుదేవుడైతే వాని ననుసరించుడని ప్రకటన చేశాడు. అతడు కొనసాగిస్తు మాకు రెండు ఎడ్లను ఇయ్యుడి. వారు వాటిలో ఒకదాని కోరుకొని దాని తునకలుగా చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండానే దానిని కట్టెలమీద ఉంచవలెను, రెండవ యెద్దును నేను చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండానే దానిని కట్టెలమీద ఉంచుదును. తరువాత మీరు మీ దేవత పేరును బట్టి ప్రార్థన చేయుడి, నేనైతే యెహోవా నామమును బట్టి ప్రార్థన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగులబెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయించుదము రండని ఏలీయా మరల జనులతో చెప్పగా జనులందరును- ఆ మాట మంచిదని ప్రత్యుత్తరమిచ్చిరి. అప్పుడు ఏలీయా బయలు ప్రవక్తలను పిలిచి- మీరు అనేకులై యున్నారు గనుక మీరే మొదట ఒక యెద్దును కోరుకొని సిద్ధముచేసి మీ దేవత పేరును బట్టి ప్రార్థన చేయుడి, అయితే మీరు అగ్నియేమియు క్రింద వేయవద్దని చెప్పగా వారు తమకు ఇయ్యబడిన యెద్దును తీసుకొని సిద్ధము చేసి, ఉదయము మొదలుకొని మధ్యాహ్నము వరకు బయలా, మా ప్రార్థన వినుము అని ప్రార్థించుచుండిరి, జవాబు రాకపోవడము చేత వారు మరి గట్టిగా కేకలువేయుచు, రక్తము కారుమట్టుకు తమ మర్యాదచొప్పున కత్తులతోను శస్త్రములతోను తమ దేహములను కోసికొనుచుండిరి గాని మాటయైనను ప్రత్యుత్తరమిచ్చు వాడైనను లక్ష్యముచేసినవాడైనను లేకపోయెను అంతట వారు ఓటమిని అంగీకరించారు.

ఏలీయా యెహోవా నామమున రాళ్లచేత ఒక బలిపీఠము కట్టించి, దాని చుట్టు రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కందకమొకటి త్రవ్వించి కట్టెలను క్రమముగా పేర్చి యెద్దును తునకలుగా కోసి ఆ కట్టెలమీద ఉంచి, జనులు చూచుచుండగా మీరు నాలుగు తొట్లనిండ నీళ్లు నింపి దహనబలి పశుమాంసముమీదను కట్టెలమీదను పోయుడని చెప్పెను. అదియైన తరువాత- రెండవ మారు ఆ ప్రకారమే చేయుడని అతడు చెప్పగా వారు రెండవ మారును ఆలాగు చేసిరి, మూడవమారును చేయుడనగా వారు మూడవ మారును చేసిరి, అప్పుడు ఆ నీళ్లు బలిపీఠము చుట్టును పొర్లిపారెను మరియు అతడు కందకమును నీళ్లతో నింపెను.

అస్తమయ నైవేద్యము అర్పించు సమయమున ప్రవక్తయగు ఏలీయా దగ్గరకు వచ్చి ఈలాగు ప్రార్థనచేసెను-యెహోవా, అబ్రాహాము ఇస్సాకు ఇశ్రాయేలుల దేవా, ఇశ్రాయేలీయుల మధ్య నీవు దేవుడవైయున్నావనియు, నేను నీ సేవకుడనై యున్నాననియు ఈ కార్యములన్నియు నీ సెలవుచేత చేసితిననియు ఈ దినమున కనుపరచుము (1 రాజులు 18 : 36).

అతడు ఈలాగున ప్రార్థన చేయుచుండగా యెహోవా అగ్ని దిగి, దహనబలి పశువును కట్టెలను రాళ్లను బుగ్గిని దహించి కందకమందున్న నీళ్లను ఆరిపోచేసెను. అంతట జనులందరును దాని చూచి సాగిలపడి యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు అని కేకలువేసిరి. ఆకాశమునుండి అగ్నిని తీసుకొనిరావడముచేత యెహోవాయే దేవుడని పూర్ణమనస్సుతో దేవుని ఆరాధించని ఇశ్రాయేలీయుల యెదుట ఋజువు పరచాడు.

మన దినములలో, ఇటువంటి దేవుని సేవకులను మరియు ప్రవక్తలను చూడటము చాలా అరుదు. నేటి దినములలో ఆశ్చర్యకార్యములు సంభవించినప్పుడు, లేక ప్రవచనము నెరవేరబడినప్పుడు మనము కొంతమంది దేవుని సేవకులను చూడటము లేదా? అటువంటి కుటుంబములను దర్శించి వారి ప్రార్థనలచేత ఇది జరిగినదని వారు చెప్పుకొనుచున్నారు, ఒక దైవ సేవకుడిపైపే కెమెరాను కేంద్రీకరించి, వారికి కలిగియున్న అన్ని మీడియా సాధనములను తీసికొని బాగుపడిన వారి గృహములను దర్శించి వ్యాపారముగా దీనిని చేయుచున్నారు. ఇటువంటి వ్యాపారము చేయుచున్న ప్రవక్తలను సహకరించే ప్రజలు కూడ అధికమగుచున్నారు. ఆశ్చర్య కార్యమును చేయునది దేవుడే. యేసు చెప్పినదేమనగా- ఉచితముగా పొందితిరి కాబట్టి ఉచితముగా ఇయ్యుడి అని చెప్పిరి ( మత్తయి 10 : 8).

## 2. ఎలీషా ప్రవక్త

ప్రభువుచేత చెప్పబడిన విధముగా, తన ముందరనున్న పండ్రెండు అరకల యెడ్లచేత దుక్కి దున్నించుచు పండ్రెండవ అరక ఎలీషా తోలుచుండిన సమయములో ప్రవక్తయైన ఏలీయా అతని చేరబోయి తన దుప్పటి అతనిమీద వేయగా ఎలీషా అతనిని వెంబడించి అతనికి ఉపచారము చేయుచుండెను (1 రాజులు 19 : 19). ఏలీయా సజీవుడుగానే ప్రభువుచేత కొనిపోబడినప్పుడు.

ఎలీషా గొప్ప ఆశ్చర్యకార్యములు చేయు ప్రవక్తగా మార్పుచెందాడు, ఇతడు యెహోరాము, యెహూ మరియు యెహోవాషు దినములలో నివసించెను.

ఏలీయా క్రింద ఎలీషా తీసుకొన్న శిక్షణ చాలా కఠినమైనది. ఎవరైతే వారికి వారే కష్టపడి పనిచేయుటకు మరియు కఠినమైన శిక్షణకు అప్పగించుకుంటారో వారే మంచి దేవుని సేవకులు అవుతారు. కఠినపనికి, సరియైన శిక్షణకు మరియు సరియైన కార్యక్రమములకు అప్పగించుటకు ఎవరైతే తిరస్కరిస్తారో వారు ఎటువంటి గొప్ప పనులను సాధించలేరు. ఆదివారపు ఆరాధనకు మాత్రమే హాజరై దేవుని కొరకు మేము గొప్ప త్యాగము చేయుచున్నాము అని ఆలోచించే ప్రజలు ఎప్పటికిని గొప్ప దేవుని సేవకులు కాలేరు.

## 1. పరిచర్యకు తనను పిలిచిన వ్యక్తితో ఒకటియైన ఎలీషా.

ఏలీయా మరియు ఎలీషా గిల్గాలులో పరిచర్యచేయుచుండగా, ఏలీయా అకస్మాత్తుగా ఎలీషాతో, నీవు ఇక్కడ ఉండుము, దేవుడు నన్ను బేతేలునకు పంపాడు. అయితే ఎలీషా తన నాయకుడిని విడువకుండ గట్టిగా పట్టుకోవడములో ధృఢముగా ఉండెను. కాబట్టి అతడు సెలవిచ్చినదేమనగా, యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు, నేను నిన్ను విడువను అని చెప్పెను. ఇట్లు అతడు ఏలీయా వెళ్లిన ప్రతి చోటికి వెళ్లెను.

కాబట్టి వారిద్దరు బేతేలునకు వెళ్లిరి మరియు అక్కడనుండి వారు యెరికోకు వెళ్లిరి. అంతట యెరికోనుండి వారు యొర్దానుకు వెళ్లిరి. ఈ అన్ని ప్రదేశములలో, ఏలీయా తన సహకారిని ఒంటరిగా విడిచిపెట్టుటకు ప్రయత్నము చేశాడు. అయితే ఎలీషా తన నాయకుడైన ఏలీయాను కొంచెముసేపు కూడ విడిచిపెట్టుటకు కోరుకొనలేదు, అయితే తన నాయకుడు వెళ్లిన ప్రతి స్థలమునకు వెళ్లాడు.

యొర్దాను దగ్గరకూడ, ఏలీయా యోర్దాను నది తాను దాటవలసియున్నదని చెప్పి అతనిని విడిచిపెట్టుటకు కోరుకొనినప్పుడు అతడు అందుకు అంగీకరించలేదు. ఎలీషా నేను కూడ నీతో పాటే నదిని దాటుదునని చెప్పాడు. తన నాయకుడిని దృఢముగా అనుసరించుటచేత, ఎలీషా కుడ ఏలీయాతో కలసి నదిని దాటాడు. నదిని దాటకమునుపు, ప్రవక్తయైన ఏలీయా తన దుప్పటి తీసికొని మడతపెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను గనుక వారిద్దరు పొడినేలమీద దాటిపోయిరి.

ఇప్పుడు ఏలీయా ఎలీషాతో నేను నీ యొద్దనుండి తీయబడకమునుపు నీ కొరకు నేను ఏమి చేయకోరుదువో దాని నడుగుమని చెప్పగా ఎలీషా నీకు కలిగిన ఆత్మలో రెండపాళ్లు నా మీదిక వచ్చునట్లు దయచేయుమనెను. అందుకతడు నీవు అడిగినది కష్టతరముగా ఉన్నది, అయితే నీ యొద్దనుండి తీయబడినప్పుడు నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడనియెడల అది కాకపోవునని చెప్పెను. ఎలీషా జాగ్రత్తగా ఏలీయాను గమనిస్తున్నప్పుడు, అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడెను మరియు ఏలీయా ఆ రథములోనే ఆకాశమునకు కొనిపోబడెను. ఎలీషా తన నాయకుడు కొనిపోబడుచున్నప్పుడు కేకలువేసి విలపించెను. మరియు ఏలీయా దుప్పటి క్రింద పడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచెను ( 2వ రాజులు 2 : 12,13).

## ౨. ఎలీషా ఎప్పటికిని అధైర్యపడలేదు.

తన నాయకుడియొక్క మాటలు మరియు కార్యములచేత తాను అనేకసార్లు పరీక్షింపబడ్డానని ఎలీషాకు తెలిసినప్పటికి, అతడు ఎప్పటికిని అధైర్యపడలేదు.

శ్రమలో ఉన్నవారికి సహాయము చేయుటకు దేవుడు సామర్థ్యముగలవాడు. వారు ఎన్నటికిని సిగ్గునొందరు. మీ జీవితములో ఎప్పటికిని ఏదో ఒకటి సంభవించలేదని మీరు ఆలోచించుచు ఉండవచ్చును. మీ ప్రార్థనలు జవాబు పొందనివిగా కనిపించవచ్చును, దినములు మరియు డబ్బు శూన్యముకొరకు ఉపయోగించబడ్డాయి. మీరు ప్రభువును సేవించినప్పటికి, ప్రతిది ఓటమి దిశగా కనిపించవచ్చును. దేవుడు నిజముగా ఉన్నాడా? అని కూడ మీరు ప్రశ్నించవచ్చును.

ప్రస్తుతము మీరు అధైర్యపడియున్నారా? అధైర్యపడవద్దు, ధైర్యముగా ఉండుము. దేవుడు మీ జీవితములో ఊహించని ఆశ్చర్యకార్యమును చేయును! ఎలీషావలె నీకుగా నీవు మార్పుచెందుము. అలాగైనట్లయితే, కాలములు నిశ్చయముగా మార్పుచెందును! పరిస్థితులు మార్పు చెందును. మన ప్రభువు మార్పు చెందనివాడు.

ఏలీయా ప్రభువుచేత కొనిపోబడినప్పుడు, ఎలీషా, నా తండ్రీ, నా తండ్రీ అని కేకలు వేశాడు మరియు తన విశ్వాసమును పోగొట్టుకొనలేదు. తన తలమీద ఉండిన అభిషేకమును మరియు తన పిలుపును అతడు ఎప్పటికిని నిర్లక్ష్యము చేయలేదు. అతడు పరలోకమువైపునకు మాత్రమే చూచి కేకలువేసెను.

...... తరువాయి భాగము 6వ పేజిలో


नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यमः हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూలై 19 2022 నుండి ఆగష్టు 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| జూలై 19 : | సువార్త అందని ప్రదేశములలో ప్రవేశించుటకు మాకు దేవుడు కృపచేత సహాయము చేశాడు. |
| జూలై 20 : | మా సహకారులు మరియు వారు మాకు అందించే ప్రార్థనలు మరియు సహకారమును బట్టి దేవుని స్తుతించుము. |
| జూలై 21 : | మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సును బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 22 : | మా పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు కుటుంబము కొరకు దేవుడు అనుగ్రహించిన సమృద్ధి ఆశీర్వాదములను బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 23 : | మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబ సభ్యులందరిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 24 : | దేవుడు మా ప్రధాన మరియు శాఖ సంఘములను అధిక విశ్వాసులతో ఆశీర్వదించాడు. |
| జూలై 25 : | మా ప్రార్థనా భాగస్వాములు, చందాభాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 26 : | మా పనివారి కుటుంబములపైన కుమ్మరించబడిన ఆశీర్వాదములను బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 27 : | మన దేశములను కాపాడుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| జూలై 28 : | 2022 జూన్ 03వ తేది నిర్వహించబడిన నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 29 : | మా సంఘములోనికి నూతన విశ్వాసులను అభిషేకముతో ఆశీర్వదించి -నందుకు దేవుని స్తుతించుడి. |
| జూలై 30 : | మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కోర్సులకు నూతన విధ్యార్థులను అనుగ్రహించిన దేవుని స్తుతించుడి. |
| జూలై 31 : | వాటర్ కూలర్, రెఫ్రిజిరేటర్, మంచములు, చాపలు మరియు పాత్రలు అను మొదలగువాటిని మా రెసిడెన్షియల్ బైబిల్ కళాశాలకు కొనుక్కోవడానికి సహాయమును చేసినందుకు దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 01: | రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి సహవాసమును బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 02: | మిషన్ పనివారి జీవితములలో ఉన్న గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 03: | మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి మన ప్రభువైన దేవుడు కాపాడుచున్నందుకై ఆయనను స్తుతించుడి. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| ఆగష్టు 04 : | మా ఆంగ్ల ఉపసంపాదకుడు, సహోదరుడు. మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్ 2022 మే 25వ తేదిన మహిమలోనికి ప్రవేశించారు. దుఃఖించుచున్న స్నేహితులు, కుటుంబము మరియు బందువుల కొరకు దయచేసి ప్రార్థించుము. |
| ఆగష్టు 05 : | సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొనిపోవుటకు దేవుడు మమ్ములను బలపరచునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 06 : | అన్ని విధములైన విశ్వాసములు కలిగిన ప్రజల మధ్య ఐక్యత కొరకై ప్రార్థించుము. |
| ఆగష్టు 07 : | దేవుని పట్ల అన్ని రాజ్యములు యథార్థత కలిగియుండునట్లు ఆసక్తితో ప్రార్థించుము. |
| ఆగష్టు 08 : | ఆయన రాజ్యమును భూమిమీద కట్టుటకు దేవుడు మాకు అనేక దర్శనములను ఇచ్చునట్లు ప్రార్థించుము |
| ఆగష్టు 09 : | మన దేశ ఐక్యత మరియు అన్ని విధములుగా అభివృద్ధి పొందునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 10 : | ఈరోజు, మేము 54వ సంవత్సరములోనికి ప్రవేశించాము. దయచేసి ప్రార్థించండి. |
| ఆగష్టు 11 : | రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య జరుగుచున్న యుద్ధముకొరకు ప్రార్థించుము మరియు ప్రపంచమంతట సమాధానము కొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 12 : | ప్రపంచమంతట సమాధానము ఉండునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 13 : | తన జీవిత చరిత్ర వ్రాస్తున్నటువంటి మా సీనియర్ పాస్టర్ అందులో సఫలత చెందునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 14 : | స్త్రీలు మరియు పిల్లల విషయములో సంభవించుచున్న హింస తొలగిపోవునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 15 : | మా కో- ఆర్డినేటర్లకి మరియు కాపరులకు నూతన బలమును ఇచ్చునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 16 : | అన్ని క్రైస్తవ సంస్థల కొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 17 : | మా మిషన్ ఫీల్డు పనివారిని బట్టి దేవుని ప్రార్థించుము. |
| ఆగష్టు 18 : | మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క ప్రణాళికలపైన దేవుని ఆశీర్వాదము కొరకు ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..

ప్రియమైన చదువరి, ఏలీయా నుండి పడిన దుప్పటిని ఎలీషా తీసుకొని నీటిని కొట్టాడు, నది రెండుగా విభజించబడినది. ఎలీషా నదిని దాటాడు. మీ స్వంత అర్హతలు మరియు తక్కువ స్థితిని గూర్చి ఆలోచించవద్దు. బైబిల్ సెలవిచ్చునదేమనగా, ఎలీషా ఎక్కువ ఆశ్చర్యకార్యములు చేశాడు.

### 3. దేవుడు ప్రతి చిన్న ప్రార్థనను వింటాడు

మన అక్కఱలకొరకు మనము దేవునికి ప్రార్థనచేసినప్పుడు, మనము కోరుకొను మార్గములో మనకు దేవుడు జవాబును ఇవ్వవలసిన అవసరము ఆయనకు లేదు. ఉదాహరణకు, మీరు ఉపవాసముండి బ్యాంకునుండి లోన్ అంగీకరింపబడాలని ప్రార్థన చేస్తు ఉండవచ్చును. మీరు లోన్ తీసుకోవడానికి దేవుడు మీకు సహాయము చేయకపోవచ్చును. అయితే ఆయన మరొక ఇతర మార్గములో మీ ఆర్థిక అక్కఱలను ఆశ్చర్యరీతిగా తీర్చును.

నేను ఒక మంచి స్నేహితుడిని కలిగియున్నాను ఆయన డాక్టర్ రబీందర్ బోయజు, చెన్నైలో సర్జన్‌గా పనిచేస్తాడు. అతడు దైవభక్తి కలిగినటువంటివాడు మరియు డబ్బు మీద ఎటువంటి కోరిక లేనివాడు. అతడు కూడ దేవుని సేవకుడు. ఒకసారి నా స్నేహితులలో ఒకరికి పైల్స్ ఉన్నట్లుగా గుర్తించి ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆ స్నేహితుడు ప్రార్థన చేయుమని నా దగ్గరకు వచ్చాడు. నేను అతనికొరకు ప్రార్థన చేశాను మరియు చాలా పేదవాడైన అతనిని నా స్నేహితుడైన డాక్టర్ రబీందర్ సింగ్ దగ్గరకు తీసుకొని వెళ్లాను.

రోగిని పరీక్షించకమునుపే, డాక్టర్‌గారు ఒక చిన్న ప్రార్థన చేశారు. తరువాత అతడు రోగితో, సర్జరీ అవసరములేదు, ఎక్కువగా నీరు త్రాగుము, ఎక్కువగా ఆకుకూరలను మరియు అరటిపండ్లను తినుమని చెప్పాడు. ఒకవారము తరువాత రమ్ము నీవు ఖచ్చితముగా బాగుపడుదువని నేను నిశ్చయతను కలిగియున్నానని చెప్పాడు. మేము తిరిగి వెళ్లుచుండగా, రోగియొక్క ముఖము వికారముగా ఉండినది. నీవు ఎందుకు బాధ పడుచున్నావని నేను అతనిని అడిగినప్పుడు, అతడు నాతో చెప్పినదేమనగా నాకు సర్జరీ చేయలేదు అందుకే నేను బాధపడుచున్నానని చెప్పాడు. తక్కువ ఖర్చుతో ఒక సర్జరీ అతనికి జరిగి యుండాల్సినది అని అతడు ఎదురుచూచాడు! ఏది ఏమైనా అతడు వైద్యుని యొక్క సలహాను పాటించాడు.

అయితే జరిగినదేమిటనగా, సర్జరీ లేకుండ అతడు పూర్తిగా కోలుకున్నాడు! సర్జరీ కొరకు అతడు పూర్తిగా సిద్ధపడ్డాడు అయితే సర్జరీ జరుగలేదు అనేది అతనియొక్క సమస్య!

కొన్నిసార్లు మనము ప్రార్థన చేయుదుము మరియు మన మనస్సు నిర్ణయించిన ప్రకారముగా జవాబు రావాలని కోరుకుంటాము- అయితే దేవుడ తన స్వంత జ్ఞానము మరియు శక్తితో పనిచేయును. అయితే ఆ ఆశ్చర్య కార్యమును అంగీకరించుటకు మనము సిద్ధ ముగా ఉండవలసినవారమై యున్నాము!

ఎలీషాకూడ ఏలీయా యొక్క శక్తిలో రెండంతలకు బదులుగా, తాను కేవలము దుప్పటిని మాత్రమే పొందుకున్నానని ఆలోచించి ఉండవచ్చును. అయితే ఎలీషా ఆత్మసంబంధిగా ఆ దుప్పటిని పూర్ణ హృదయముతో తీసుకొనడానికి సిద్ధపడ్డాడు!

ప్రియమైన దేవుని బిడ్డ, మీ ప్రార్థనలకు దేవునియొక్క జవాబులపట్ల మీ వైఖరి ఏ విధముగా ఉన్నది?

### 3. గేహాజి

సిరియా సైన్యమునకు అధిపతియుండెను అతడు తన శరీరమందు కుష్టరోగమును కలిగియుండెను అతని రపేరు నయమాను (2 రాజులు 5:1). అతని ఇంటిలో ఇశ్రాయేలు చిన్నది పనిచేయుచుండెను మరియు యజమానియైన నయమానును ఎలీషా దగ్గరకు తీసుకొని వెళ్లినట్లయితే కుష్టరోగమునుండి బాగుపడతాడని యజమానుని భార్యకు సలహాను ఇచ్చినది. కాబట్టి నయమాను ఎలీషా దగ్గరకు వచ్చాడు. ఎలీషా తలుపు దగ్గరకు వచ్చి అతడు నిలువబడినప్పుడు, అతడు యొర్దాను నదిలోనికి వెళ్లి ఏడు సార్లు మునగమని అతనికి ఎలీషా ద్వార చెప్పబడినది. నయమాను అందుకు కోపపడి ఈ విధముగా చెప్పాడు- అతడు నా యొద్దకు వచ్చి నిలిచి, తన దేవుడైన యెహోవా నామమును బట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్టరోగమును మాన్పునని నేననుకొంటిని. యొర్దాను నది కంటె గొప్పవైన నదులు మా దేశములో లేవా? అని చెప్పినప్పుడు అతని దాసులలో ఒకడు అతనిని శాంతింపజేసి అతనితో, నాయనా, ఆప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయ కుందువా? అయితే స్నానముచేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటే మేలుకాదా అని చెప్పాడు.

దీనిని విన్న నయమాను వెళ్లి నదిలో ఏడువారులు మునిగాడు. దైవజనుని మాటప్రకారము, అతని శరీరము పసిపిల్లవాని శరీరమువలె తిరిగి మొదటి స్థితికి వచ్చినది, అతడు శుద్ధుడయ్యాడు. అతడు దైవజనుని దగ్గరకు తిరిగి వెళ్లి, అతనియెదుట తన దాసులతో కూడ నిలబడెను.


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: హింది

సభ్యత్వముకొరకు రిజిష్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

నయమాను- చిత్తగించుము, ఇశ్రాయేలు లోనున్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును, ఇప్పుడు నీవు నీ దాసుడనైన నా యొద్ద బహుమానము తీసికొన వలసినదని అతనితో చెప్పగా ఎలీషా- ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసికొనను అని చెప్పెను. నయమాను అతనిని ఎంతో బతిమాలినను అతడు ఒప్పకపోయెను (2 రాజులు 5 : 11-16).

ఎలీషా పరిచారకుడైన గేహజీ దీని చూచుచు తన మనస్సులో ఈ విధముగా అనుకున్నాడు- నా యజమానుడు నయమాను నుండి ఏమియు తీసుకొనలేదు. నేను అతనిని వెంబడించి అతని నుండి ఏదైన తీసుకొందాము అని అనుకున్నాడు. కాబట్టి గేహజి నయమానును వెంబడించాడు. తనను వెంబడించడము నయమాను చూచి, క్షేమమా అని అడిగెను. అతడు - క్షేమమే అని చెప్పి నా యజమానుడు నాచేత వర్తమానము పంపి- ప్రవక్తల శిష్యులలో ఇద్దరు యౌవనులు ఎఫ్రాయిము మన్యము నుండి నా యొద్దకు ఇప్పుడే వచ్చిరి గనుక నీవు వారికొరకు రెండు మణుగుల వెండియు రెండు దుస్తుల బట్టలును దయచేయుమని సెలవిచ్చుచున్నాడనెను. అందుకు నయమాను- నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసుకొనుమని బతిమాలి, రెండు సంచులలో నాలుగు మణుగుల వెండి కట్టి రెండు దుస్తుల బట్టలనిచ్చి, తన పనివారిలో ఇద్దరి మీద వాటిని వేయగా వారు గేహజీ ముందర వాటిని మోసికొని పోయిరి. మెట్ల దగ్గరకు వారు రాగానే వారి యొద్దనుండి గేహజీ వాటిని తీసికొని యింటిలో దాచి వారికి సెలవియ్యగా వారు వెళ్లిపోయిరి.

అతడు లోపలికి పోయి తన యజమానుని ముందర నిలువగా ఎలీషా వానిని చూచి- గేహజీ, నీవెచ్చట నుండి వచ్చితివని అడిగినందుకు వాడు - నీ దాసుడనైన నేను ఎచ్చటికిని పోలేదనెను. అంతట ఎలీషా వానితో- ఆ మనుష్యుడు తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనసు నీతో కూడ రాలేదా? ద్రవ్యమును వస్త్రములను ఒలీవచెట్ల తోటలను ద్రాక్షతోటలను గొఱ్ఱెలను ఎడ్లను దాసదాసీలను సంపాదించుకొనుటకు ఇది సమయమా? కాబట్టి నయమానునకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును అని చెప్పగా వాడు మంచువలె తెల్లనైన కుష్ఠము గలిగి ఎలీషా ఎదుట నుండి బయటికి వెళ్లెను (2రాజులు5:20-27). దేవుని సేవకుల జాబితాలో నుండి గేహజీ పేరు తొలగించబడినది. అతని వంశస్థులు కూడ శపించబడ్డారు.

నీ మాదిరి ఎవరు? మీరు నన్ను అడిగినట్లయితే, నేను ఎలీషావలె ఉండాలని కోరుకొనుచున్నానని చెప్పుదును. ఎలీషా కలిగియున్న అభిషేకము నా తలమీద నేను కలిగియుండాలని నేను గొప్ప కోరిక కలిగియున్నాను, అప్పుడు నేను రెండంతలుగా ఆశీర్వదింపబడును మరియు ఈ లోకములో విజయవంతమైన జీవితమును జీవిస్తాను.

కొంచెముసేపు దయచేసి ఆలోచించుము! మీరు ఎలీషా వలె పిలువబడ్డారా? ఎలీషావలె పిలువబడినప్పటికి, శరీరవిషయములో మరియు ఆత్మ విషయములో ప్రతి దిన సమస్యలతో మీరు పోరాడుచున్నారా? గేహజీవలె ఒక మంచి పని లేక పరిచర్య పేరుమీద డబ్బును సంపాదించుచున్నావా?

నేటి దేవుని సేవకుల సంచులలో, బైబిల్లు లేక సువార్త కరపత్రికలు ఉండకపోవచ్చును. బదులుగా వారి ప్రాజెక్టులకు సంబంధించిన మరియు వాటితో సంబంధము కలిగిన పత్రములు నిశ్చయముగా వారి సంచులలో ఉండును. కొందరు ఇటువంటి విషయములను కంఠస్థము చేయుటకు చాలా తెలివిగలవారు! నేటి దేవుని సేవకులలో అనేకులు వారు చూచిన దానినంతటిని తీసుకొనుటకు ప్రణాళికలను రచించుటలో నిపుణులు. డబ్బును సంపాదించుటకు వారు కొన్ని పరిశుద్ధ కారణములను కలిగియున్నారు.

...... తరువాయి భాగము 9వ పేజిలో


## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

The Chairman, Nehemiah Bible College,
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in



## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## పెన్సిల్ చాప యొక్క ఒక పాత కథ

బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు (సామెతలు 22 : 6).

గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో నేను 5వ తరగతి పూర్తి చేసుకున్న తరువాత, నేను పై తరగతికి ప్రమోషన్ పొంది ఉన్నత పాఠశాలలో ప్రవేశించాను, అక్కడ నాకు మొదటిసారిగా ఇంగ్లీషు అక్షరమాల నేర్పబడినది, తరగతి ఉపాధ్యాయుడు మరుసటి రోజు విద్యార్థులందరు పెన్సిల్ మరియు నోటు పుస్తకమును తీసుకొనిరావాలని చెప్పారు. నేను ఇంటికి వచ్చిన వెంటనే, నేను ఈ అవసరతను గురించి నా తల్లికి చెప్పాను, ఆ సమయములో నా తండ్రి బయట ఉండెను. ఆమె నా కొరకు నోటు పుస్తకమును సంపాదించినది గాని పెన్సిల్‌ను సంపాదించలేకపోయినది. మా ఇరుగుపొరుగు బంధువులనుండి కూడ నాకు పెన్సిల్‌ను తీసి ఇచ్చుటకు ఆమెకు ఇష్టము లేక, తమ అసమర్థతను నాకు వివరించి పెన్సిల్ కొరకు ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రార్థన చేయుమని నాకు చెప్పినది.

ఆమె మాటలకు నేను లోబడి, నేను మోకరించి రాత్రి సమయములో నాకు పెన్సిల్‌ను అనుగ్రహించుమని దేవునికి ప్రార్థించి నిద్రించుటకు వెళ్లిపోయాను. మరుసటి రోజు ఉదయము వరకు దేవుడు నాకు ఎటువంటి పెన్సిల్‌ను ఇవ్వలేదు. కాబట్టి పెన్సిల్ లేకుండానే నేను పాఠశాలకు వెళ్లవలసియుండేది. వారి కొరకు విద్యార్థులందరు పెన్సిళ్లను తీసుకొనివచ్చారు, నేను ఒక్కడినే ఉపాధ్యాయుడి యొక్క నియమమునకు లోబడలేదు. కాబట్టి ఉపాధ్యాయుడు నా విషయమై సంతోషముగా లేడు. పెన్సిల్ లేకుండ మరుసటి దినము పాఠశాలకు వెళ్లకూడదని ఆమె నాకు చెప్పినది.

నేను ఇంటికి వచ్చి ఉపాధ్యాయురాలు నా పట్ల సంతోషముగా ఉండని విషయమును నా తల్లితో చెప్పాను. నా తల్లి ఊరక నవ్వి రెండవ రోజు కూడ ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రార్థనచేయుమని నాకు చెప్పినది. మరియు పెన్సిల్ మార్గమధ్యములో ఉన్నదని నిశ్చయముగా నాతో చెప్పినది. నేను ఆవిధముగా చేశాను కాని ఏమియు సంభవించలేదు. కాబట్టి నేను మరల పెన్సిల్ లేకుండానే పాఠశాలకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడినది. ఉపాధ్యాయురాలు నన్ను అడిగినప్పుడు, నా తల్లి నాకు చెప్పిన విధముగా నేను ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రార్థన చేశాను మరియు పెన్సిల్ మార్గ మధ్యములో ఉన్నదని చెప్పాను. ఉపాధ్యాయురాలు నా మీద కోపపడినది మరియు నా తల్లి వైఖరి పట్ట కోపమును చూపినది. పెన్సిల్ లేకుండ మరుసటి రోజు నేను పాఠశాలకు వెళ్ళకూడదని చెప్పినది.

అధిక బాధతో, నేను ఈ విషయమును నా తల్లికి చెప్పాను. నా పెన్సిల్ ప్రార్థనను విన్నందుకు ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించమని నా తల్లి నాతో చెప్పినది. మధ్యరాత్రి వరకు నేను ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించుచు ఉంటిని. అయితే పెన్సిల్ లేకుండ మరుసటి రోజు నేను పాఠశాలకు వెళ్లినట్లయితే అక్కడ పొందబోవు శిక్ష మరియు కఠిన పరిస్థితుల గురించి ఆలోచించుచు నేను నిద్రించలేకపోయాను.

నేను ఆశ్చర్యపడే విధముగా, అకస్మాత్తుగా ఎవరో ఒకరు మధ్యరాత్రివేళ తలుపు తట్టుచు ఉండటము మేము విన్నాము. ఇంట్లో పెద్దలైన పురుషులు లేని కారణమున కొందరు దొంగలు తలుపు తట్టుచు ఉండవచ్చునని నా తల్లి నాతో చెప్పినది మరియు నిశబ్ధముగా ఉండి పరుపు క్రింద పడుకొనుమని చెప్పినది.

అంతట నా తల్లి పేరును పెట్టి కిటికీ ద్వార పిలువడము మేము విన్నాము. ఆ స్వరము ఎవరిదో కాదు నా అంకుల్ గారిది. ఆయన పేరు సెల్వమణి. నా ఇంటికి 70 కిలోమీటర్ల దూరములో ఉన్నటువంటి పలాయమ్‌కొట్టాయ్ అనే టౌన్‌లో పోలీస్ ఆఫీసర్‌గా పనిచేయుచున్నాడు. మేము తలుపును సంతోషముగా తెరిచాము. అతడు నాకు చాలా బహుమతులు తీసుకొని వచ్చాడు ఉదాహరణకు బిస్కట్లు, స్వీట్లు, బట్టలు యథావిధిగా తీసుకొనివచ్చాడు. నేను ఒక ప్రత్యేకమైన బహుమతి కలిగిన సంచిని నేను తెరచినప్పుడు, అందులో ఒక పెట్టె ఉండుటను నేను కనుగొన్నాను, నేను దానిని ఆతురతతో తెరచినప్పుడు చాలా విలువైన పెన్సిళ్లను కలిగిన పెట్టెను నేను చూశాను ( ఆ పెట్టెలో ఆదినములలో చాలా ధరకలిగిన నటరాజ్ పెన్సిళ్లు ఉండెను). అందులో 24 పెన్సిళ్లు ఉండెను.

దేవుడైన యేసుక్రీస్తు నా ప్రార్థన వినడము మాత్రమే కాకుండ, జవాబును ఇచ్చాడని ఆ రాత్రి నేను ఎంతగానో గంతులు వేశాను. అధిక సంతోష కారణముచేత, ఆ మిగిలిన రాత్రియంతయు నేను నిద్రించలేదు.

తరువాయి రోజు ఉదయము, నేను పాఠశాలకు సంతోషముగా 24 పెన్సిళ్లతో వెళ్లాను ప్రతి విధ్యార్థి ఒక పెన్సిలు మాత్రమే తీసుకొనివచ్చారు కాని నేను 24 పెన్సిళ్లతో వెళ్లాను. ఉపాధ్యాయురాలు నా దగ్గరకి కఠినమైన ముఖముతో వచ్చి ఏమైనదని అడిగినది. నిన్న మార్గమధ్యములో ఉన్నటువంటి పెన్సిల్ ఆశ్చర్యకరమైన మార్గములో ఈ రోజు నా చేతికి చేరినదని నేను జవాబు చెప్పాను. ఆమె నా వెనుక సంతోషముతో తట్టి జీవముగల దేవుడు ఉన్నాడని విద్యార్థులందరికి చెప్పినది. ఆ జీవము గల దేవుని పేరే యేసుక్రీస్తు.

ప్రియమైన చదువరి, నేను 7 సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు ఇది జరిగినది, అయితే ఇది ఇప్పటికిని నా మనస్సులో ఇప్పుడే సంభవించినట్లుగా జ్ఞాపకమున్నది. నాకు పెన్సిళ్లను అనుగ్రహించిన దేవుడే ఇప్పటికి సజీవముగా ఉన్నాడు. ఆయన నిన్న, నేడు నిరంతరము ఏకరీతిగానే యున్నాడు (హెబ్రీ... 13 : 8). కాబట్టి నేను ఈ రోజుకు కూడ ఒక చిన్న చాపను నా గదిలో ఉంచుకున్నాను, నేను దానిని పెన్సిల్ చాపగా పిలుస్తాను.

ప్రతిరోజు తెల్లవారుజామున లేచి పెన్సిల్ చాప దగ్గరకు వెళ్లి మూడు సార్లు ప్రార్థన చేయుటకు ప్రయత్నము చేస్తాను. నేను ఎంత తీరిక లేకుండ ఉన్నప్పటికి అదే దేవుడైన యేసుక్రీస్తు దగ్గరికి వెళ్లి నా అవసర తలన్నిటిని ఆయన ముందు ఉంచుదును. ఇంతవరకు నేను ఆయననుండి సూది నుండి అనేక మిని బస్సులు, పెద్ద భవనములు అను మొదలగువాటిని పొందుకున్నాము. ఇవన్నియు ఈ పెన్సిల్ చావద్వారానే పొందుకున్నాను. కాబట్టి పరిశుద్ధ గ్రంథమును మోసికొనిపోవు చేతులు మరియు ప్రార్థించుటకు మోకరించు పాదములు ఓటమిలో ఎప్పటికిని ముగించబడవు అని నేను తెలుసుకున్నాను.

గత 53 సంవత్సరములలో, నేను డబ్బును సంపాదించే ఏ విధమైన ప్రాజెక్టును నేను నిర్వహించలేదు లేక డబ్బును సంపాదించుటకు ఒక వ్యక్తియొక్క ఇంటి దగ్గరకు నేను వెళ్లలేదు లేక పలురకములైన పరిచర్యల అక్కఱల కొరకు నేను ఎవరి దగ్గరకు వెళ్లలేదు. నాకు జవాబును ఇచ్చిన నా దేవుని నుండి నేను డబ్బును సంపాదించుకున్నాను, నా అక్కఱలన్నిటిని నా పెన్సిల్ చాపమీద ప్రార్థన చేయుట ద్వార నేను పొందుకున్నాను.

నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పీ.....4 : 13).

7వ పేజి తరువాయి భాగము.....

దేవుని పనివారు డబ్బు అవసరతలో ఉన్నప్పుడు, కొందరు ఈ విధముగా చెప్పుటకు ప్రారంభము చేస్తారు, మీ ధనమును మాకు ఇవ్వుము. నేను మీకొరకు కన్నీటితో ప్రార్థన చేయుదును. తరువాత మీరు ఖచ్చితముగా అదృష్టవంతులగుదురు. కొందరు చెప్పుదురు, మా పరిచర్యకు ప్రతి ఒక్కరు 1,000 రూపాయలను ఇచ్చు 750 ప్రజలు కావాలని. కొందరు చెప్పుదురు, దేవుడు నాకు కనిపించి చెప్పినదేమనగా పదవి విరమణ సమయములో పెద్ద మొత్తములో ధనమును పొందుకొను వారు దానినంతటిని పరిచర్యకు ఇవ్వాలి, దానిని మేము 5 సంవత్సరముల తరువాత పూర్తి మొత్తమును తిరిగి ఇస్తాము.

యేసు తన శిష్యులకు ప్రజలను మోసము చేయుమని నేర్పించలేదు. బదులుగా ఆయన వారికి చెప్పినదేమనగా, ......నీవు సముద్రమునకు పోయి, గాలము వేసి, మొదట పైకివచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచిన యెడల ఒక షెకెలు దొరకును, దానిని తీసికొని నా కొరకును నీ కొరకును వారికిమ్మని చెప్పెను (మత్తయి 17 : 27). కొంతమంది దేవుని పిల్లలు తప్పుడు మార్గములో డబ్బును పొందుకొనుటకు అలవాటు వడ్డారు మరియు అ విధముగా ధనమును సంపాదించుటలో ఆనందించుచున్నారు. కొందరు ప్రభువు పనికి కొంత ధనమును ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నారు. అయితే దేవుడు అటువంటి ధనమును కోరుకొనడు, ప్రియమైన దేవుని పిల్లలారా, మీ చర్యలన్నిటిలో జాగ్రత్తగా ఉండుము!

మనము మన పరిచర్యను నిజాయితీగా చేసినప్పుడు, మన అక్కరలను తీర్చు విషయమై మనము అక్కడికి ఇక్కడికి తిరుగవలసిన అవసరము లేదు. ధనమును సంపాదించుకొనుటకు మార్గములను వెదకవలసిన అవసరము లేదు. మనము నూతన మార్గములను కనిపెట్టవలసిన అవసరము లేదు మరియు వాటిని ఆచరించవలసిన అవసరము లేదు. మనలను పిలిచిన దేవుడు నమ్మదగినదేవుడు. ఆయన ఎప్పటికిని తన పిల్లలను దీనస్థితిలో ఉండునట్లు చేయడు. ఆయన తన పరిచర్యలలో దేనిని మరచిపోడు. అయితే మన చర్యల వెనుక ఉన్న మన ఉద్ధేశమును ఆయన ఖచ్చితముగా చూచును.

ప్రియమైన దేవుని పిల్లలారా, మీ మనస్సు యొక్క వైఖరి ప్రకారముగా మీరు మీ జీవితమును జీవించుచున్నారా? అది చిన్నది లేక పెద్దదైనా ఏలీయా వలె ఉండుటకు మీరు ఇష్టపడుచున్నారా, దేవుడు కోరుకొను పరిశుద్ధ జీవితమును జీవించుచు పరలోకమునకు వెళ్లు విధముగా జీవించుచున్నారా?

లేక

మీరు ఎలీషావలె ఆసక్తితో ప్రార్థన చేయుచు మరియు మీ విశ్వాసములో స్థిరముగా ఉన్నారా? అప్పుడే మీ పిలుపు విషయమై మీరు బలవంతులుగా ఉండి రెండంతల ఆశీర్వాదమును పొందుకొందురు. మీరు ఎలీషాను అనుసరించి మీ శత్రువుల కంటే జ్ఞానము గలవారుగా మరియు మీ బోధకులకంటే మరియు వృద్ధులకంటే జ్ఞానము గలవారుగా మార్పుచెందుదురా? (కీర్తనలు 119 : 98-100).

పరిచర్య పేరుతో ఏదో ఒకటి చేయుచున్న గేహజీవలె ఉండుటకు కోరుకొనుచున్నారా? మరియు డబ్బు కోసము అక్కడికి ఇక్కడికి తిరుగుచు చివరికి మీ పరిచర్యను పోగొట్టుకొనుచు మీకు మరియు మీ సంతతికి శాపములను పొందుకొను జీవితమును జీవించుచున్నారా?

మీ కోరికమీదనే మీ గమ్య స్థానము నిర్ణయించబడుతుంది. మీ జవాబు ఏమిటి?

**ప్రతిధ్వనించు పిలుపు ప్రసిద్ధిగాంచిన వ్యక్తి మరియు ప్రచురణలలో అతనియొక్క అసాధారణ సహాయమునకు వందనములను తెలియజేయుచున్నది!**



మేము చింతతో ప్రకటించునదేమనగా సహోదరుడు మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్‌గారు అనగా ప్రతిధ్వనించు పిలుపు యొక్క ఆంగ్ల మాస పత్రికకు సీనియర్ ఉపసంపాదకులుగా మాతో కలసి 43 సంవత్సరములు పనిచేసిన ఈయన తన 72వ సంవత్సరములో 2022 మే 25వ తేదిన బుధవారము ఉదయము 6 గంటలకు మహిమలోనికి ప్రవేశించారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె మరియు వారి సంతానము ఉన్నారు. దయచేసి మా కొరకు ప్రార్థించండి.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

3. నీ జీవితములో మంచి జరుగు అవకాశము లేనప్పటికి, ఆశ్చర్యకార్యములను ప్రభువు నీ జీవితములో చేయును అని ప్రభువునందు విశ్వాసముంచుము, నిరీక్షణ కలిగిన ప్రార్థనలతో ఆయనమీద మాత్రమే ఆనుకొనుము. నిశ్చయముగా ఆశ్చర్యకార్యములు సంభవించును.
మీ అంగలార్పు నాట్యముగా మార్చివేయబడుతుంది (కీర్తనలు 30 : 11).

************

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
ECHO OF HIS CALL
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JULY, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**